నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం । 6 । మే । 2024 । పేజీలు : 10





# పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటు

వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

యువ ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఓటర్ బడ్డీ లోగాను ఆవిష్కరించిన సిపి, కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్

5 కె రన్ లో పాల్గొన్న కలెక్టర్లు, సిపి అంబర్ కిషోర్ ఝా , కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్, వ్యయ పరిశీలకులు దిలీబన్ , ధీరజ్ సింగా

2 లో









# పోల్ టెన్షన్...!


ఎండల తీవ్రత

వరుస సెలవులు

పోలింగ్ శాతం పెంచాలన్న లక్ష్యంతో స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు

హనుమకొండ సూర్య ప్రతినిధి , మే 05, మేజర్ న్యూస్ : ఎండల తీవ్రత, వరుస సెలవులు రావడంతో గతం కంటే ఈ సారి పోలింగ్ పెరిగేనా అనే దానిపై పార్టీ నేతల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. పోలింగ్ శాతం పెంచాలన్న లక్ష్యంతో మిగతా 2లో..

# భక్తులతో ఆలయం కిటకిట



మంగపేట, మే 5, సూర్య (మేజర్ న్యూస్): ఆదివారం సెలవు దినం కావడంతో మండలంలోని మల్లూరులో గల శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెలుగు రాష్ట్రాలతో పాటు మాహారాష్ట్ర , ఛత్తీస్ గడ్ నుంచి సైతం భక్తులు తరలి వచ్చి స్వామి వారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామి వారి విశిష్టతను ఆలయం యొక్క ప్రత్యేకను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో అర్చకులు రాఘవా చార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ, సిబ్బంది శేష్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో

# పోలింగ్ సమయం ఒక గంట పెంపు

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య



2 లో



# ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనిపించేలా బ్యాలెట్ పేపర్ అమర్చాలి

జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

8 లో



మోసపూరిత హామీలు ఇచ్చిన పార్టీలకు

## ఓటుతో గుణపాఠం చెప్పాలి

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్ రావు



పెద్ద వంగర 05సూర్యా మేజర్ న్యూస్: పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండల పరిధిలోని అవుతాపురం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు.. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని, కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ సమయం ఒక గంట పెంపు



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 15 , మేజర్ న్యూస్: ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఒక గంట పెంచుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసినట్లు వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందు వలన పోలింగ్ సమయాన్ని పార్లమెంటు ఎన్నికల్లో ఎన్నికల సంఘం ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ( 6) అసంబ్లీ సెగ్మెంట్లు స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట లలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడునని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. భూపాలపల్లి అసంబ్లీ సెగ్మెంట్లో మాత్రం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్ నిర్వహించబడునని కలెక్టర్ తెలిపారు.

# పోల్ టెన్షన్ ...!

మొదటి పేజీ తరువాయి..

స్వీప్ ఆధ్వర్యంలో అధికారులు విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్లు కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా అవగాహన కల్పిస్తున్నారు. ఆట పాటలతోను, 5కె రన్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని , మీ కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకునేలా చేయాలని వారికి అవగాహన కల్పిస్తున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికలకు, పార్లమెంట్ ఎన్నికలకు చాలా తేడా ఉంటుందని పార్టీ నేతలే పేర్కొంటున్నారు. పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మంట్లకు విస్తరించి ఉండడం ఒక కారణం . ఇప్పటికి పార్లమెంట్ ఎన్నికల జోష్ గ్రామాల్లో కనబడడం లేదు. అదే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి గడప గడపకు వెళ్ళి పోలింగ్‌లో ఓటరు పాల్గొనేలా నేతలకు బాధ్యతలు అప్పగించే వారు.అదే పార్లమెంట్ న్నికలలో ఆ తీరు కనబడడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అదికాకుండా గతంలో అర్బన్ ఏరియాలో సగటున 69 శాతానికి మించి పోలింగ్ నమోదు కాక పోవడం అదే రూరల్ ఏరియాలో మాత్రం 80 శాతానికి పైగా పోలింగ్ నమోదు అయింది. ముఖ్యంగావరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవ ర్గాలలో పోలింగ్ శాతం చాలా తక్కువ గా నమోదవుతుంటుందని పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఉద్యోగులు, గ్రాడ్యుయేట్లు , స్టూడెంట్లు ఎక్కవగా ఉండగా ఓటింగ్ శాతంలో మాత్రం నియోజకవర్గం వెనుకబడే ఉంటోంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 59.1 శాతం పోలింగ్ నమోదవగా , 2023 ఎలక్షన్స్‌లో 56. 59 శాతం మాత్రమే ఓటింగ్ జరిగింది. ఇక వరంగల్ తూర్పు లోను ఇదే పరిస్థితి కనిపిస్తోంది. 2023 ఎలక్షన్స్‌లో 66.74 శాతం మాత్రమే ఓట్లేశారని నేతలే పేర్కొంటున్నారు.

### పోలింగ్ శాతం పెం చాలనే లక్ష్యంతో స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు....

మే 13న జరగ నున్న లోక్ సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేం దుకు అధికార యంత్రాంగం పడరాని పాట్లు పడుతోంది. ఈ సారి ఎలాగైనా పోలింగ్ శాతాన్ని పెంచాలన్న లక్ష్యంతో స్వీప్ కార్యక్రమాల కింద ఇంటింటికి తిరుగుతున్నారు. ఆట పాటలతో, 5 కెన్ రన్ తదితర కార్యక్రమాలతో అవగాహన కల్పిస్తున్నారు. పోలింగ్ శాతం పెంచాలన్న లక్ష్యంతో స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ఉమ్మ డి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్లు విస్తృతంగా పాల్గొని అ వగాహన కార్యక్రమాలు పాల్గొని అవగాహన కల్పిస్తున్నారు. అయితే ఈసారి పోలింగ్ శాతం గతం కంటే ఎక్కువగా పెంచాలన్న లక్ష్యంగా ముందుకు వెళ్లుతున్నారు.

### ఎండ తీవ్రత, వరుస సెలవులు...

పోలింగ్ తేది మే 13న సోమవారం ఆ రోజు ఎలాగూ సెలవు. అంతకు ముందు రెండు రోజులు 12 అదివారం, 11 రెండో శనివారం సెలవులు. అది కాకుండా మే నెల ప్రారంభం నుండే ఎండ తీవ్రత పెరిగి పోతుంది. ఇప్పటి కే 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటుతున్నాయి పోలింగ్ జరిగబోయే వారంలో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు ఉంటాయనే అంచనాలు ఉన్నాయి. వాతావరణ శాఖ సైతంఇప్పటికే ఎండ తీవ్రతను తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి తెలియ చేస్తుంది. వడ దెబ్బతగులుతుందనే భయంతో బయటకు వెళ్లని వారూ ఉండే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి వారు ఇంటికే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయని వారు ఉండమే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఉండే అవకాశాలు ఉన్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అది కాకుండా వివిధ ప్రాంతాలో వెళ్లే వారు ఓటు ఉండే ప్రాంతాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించడం లో పెద్ద అసక్తి కనబర్చక పోవడం కూడా కారణం కావచ్చునన్నే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అది కాకుండా వరుస సెలవులు వచ్చున్నాయి. పోలింగ్ తేది 13న సోమవారం ఆ రోజు ఎలాగూ సెలవు. అంతకు ముందు రెండు రోజులు 12 అదివారం, 11 రెండో శనివారం సెలవులు సహజంగానే సెలవంటే రెస్టు తీసుకోవడానికో, లేదంటే ఇతరత్రా ఎంజాయ్ చేయడానికి మొగ్గు చూపే వారు ఎక్కువ ఉంటారని వారు ఓటింగ్ లో పాల్గొనక పోతే పోలింగ్ శాతం మీద ప్రభావం చూపుతుందనే ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా అధికారుల నిర్వహిస్తున్న కార్యక్రమాలతో పోలింగ్ పెరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

# పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటు



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 05, మేజర్ న్యూస్: పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటు అని ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఆదివారం వరంగల్, హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియం నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు ఓటర్ల ను చైతన్యవంతం చేసే కార్యక్రమంలో 5 కెన్ రన్ నిర్వహించారు. 5 కెన్ రన్ లో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, కేం ద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్, వ్యయ పరిశీలకులు ఏ. దిలీబన్, ధీరజ్ సింగ్ సిఎండి వరుణ్ రెడ్డి , జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్వి ని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ లు రాధిక గుప్తా, సంధ్యారాణి , ట్రైని ఐపిఎస్ శుభం, ఎన్ఐటి డైరెక్డర్ సుబుద్ది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటు అని ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు ఉన్నదని అన్నారు. ఒక వ్యవస్థ కు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో ఆ ప్రజాప్రతినిధి ని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరమని అన్నారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్ల ను చైతన్యం కల్పించుటకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని అన్నారు. భారత ప్రజాస్వామ్య పరి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ యువ ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు ఈనెల 3 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఓటు



వినియోగించుకోవాలని కోరారు. ముందుగా ఎన్నికలలో పోలింగ్ కు సంబందించిన సందేహాల నివృత్తి కోసం స్కాన్ చేసి తెలుసుకొనే ఓటర్ బడ్డీ లోగోను వారు ఆవిష్కరించారు. ఈ నెల 13వ తేదిన ఓటు ఖచ్చితంగా వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 5 కె రన్ లో గెలుపొందిన విజేతలకు మెడల్స్, ప్రశంస పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో డిసిపి అబ్దుల్ బారి, వరంగల్, హనుమకొండ జిల్లా అధికారులు, ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, స్వచ్చంద సంస్థలు, వాకర్స్, దివ్యాంగులు, యువతి, యువకులు, ప్రజలు పాల్గొన్నారు

# నిర్మించి పది సంవత్సరాలు అవుతుంది

# అంబేద్కర్ భవనం పై ఎందుకింత చిన్న చూపు

**వెంటనే సంబంధిత అధికారులు ఈ విషయం మీద స్పందించాలి**

**బూర రజనీకాంత్ యూత్ నాయకులు**



ఇనుగుర్తి మే 5 మేజర్ న్యూస్ ( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రం లో ఉన్నటువంటి అంబేద్కర్ భవనం (ఎస్సి కమ్యూనిటి హాల్) నిర్మించి పది సం వత్సరాలు అవుతుంది .బూర రజనీకాంత్ యూత్ నా యకులు మాట్లాడుతూ ..ఇప్ప టివరకు ప్రారంభానికి నోచుకో కపోవడం బాధాకరం. సంఘా నికి సంబందించిన వారు పలు మార్లు అధికారులను సంప్ర దించిన ఎటువంటి ఉపయోగం లేదని చెప్పడం గమనార్హం .ఈ యొక్క భవనం నిర్మించిన కాంట్రాక్టర్ లను కలిస్తే నాకు రావలసిన బిల్లు రాలేదు కనుక ఈ యొక్క భవనాన్ని వాడుకునే హక్కు నాకు మాత్రమే ఉంది అని చెప్పడం జరిగింది.తదనంతరం భవనంలో వడ్లు,మక్కలు, పోసి ఉంచడం జరిగింది. అధికారులేమో పూర్తి బిల్లు




వచ్చేసింది.అంబేద్కర్ సంఘానికి సంబందించిన వారు వాడుకోవచ్చు అంటున్నారు.ఈ విషయం పైన ఎవ్వరు సరిగ్గా స్పందించడం లేదని యువత చెప్పడం జరుగుతుంది.ఎండాకాలం కావడం తో విద్యార్థులు రోడ్లపైనా క్యారం బోర్డులు ,చెస్ ,ఆడుకోవడం ఏంటని ప్రశ్నిచడం జరిగింది.వెంటనే సంబంధిత అధికారులు ఈ విషయం మీద స్పందించకపోతే పెద్ద ఎత్తున యువత కలెక్టర్ గారిని కలవాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

## సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ వాళ్లే అనుభవిస్తున్నారా

**ఎస్టి సెల్ మండల అధ్యక్షులు బానోత్ సూర్య నాయక్**



ఇనుగుర్తి మే 5 మేజర్ న్యూస్( సూర్య):రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాత్రమే అనుభవిస్తున్నారా మరి ఇతర పార్టీల వాళ్లు అనుభవించటం లేదా అని ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు బానోతు సూర్య నాయక్ ఆదివారం బానోతు సూర్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో 200 యూనిట్ల లోపు విద్యుత్ మాఫీ 500 కే గ్యాస్ కనెక్షన్ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తుంటే అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపారు ఇది అభివృద్ధి కాదా అని అని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకును ప్రశ్నించారు టిఆర్ఎస్ పార్టీ చెందినవారు 500 కి గ్యాస్ గ్యాస్ సిలిండర్ తీసుకోవడం లేదా 200 యూనిట్ల లోపు విద్యుత్ బకాయి మాఫీ కావడం లేదా ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం లేదా అని తెలిపారు కండ్ల ముందు ఇన్ని కనపడుతుంటే టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించాడని ఆరోపించడం ఎంతవరకు సబవని అన్నారు ఇనుగుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఎంతమందికి దళిత బంధు పథకాన్ని ఇప్పించారో బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు చెప్పాల అన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ప్రజలు ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ ని ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించారూ మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతో 3 లక్షల ఓట్లతో గెలవబోతున్నట్లు తెలిపారు.

## బిజెపి కార్యకర్తలు జనసభకు తరలిరండి

**బిజెపి మండల - అధ్యక్షులు రాజు యాదవ్**



ఖానాపూర్ మే 05, సూర్య న్యూస్ : మహబాద్ పార్లమెంట్ పరిధి లోని నర్సంపేటలో ఈ నెల 6 వ తారీఖున జరిగే జనసభను విజయ వంతం చేయవలసిందగా మండల ప్రజలకు విజ్ఞప్తిచేసారు, ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మహా బాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారామ్ నాయక్ గెలుపు కొరకు వారికి మద్దతుగా భారీ బహిరంగ సభలో పాల్గొనబోతున్న ఉత్తర ఖండ్ ముఖ్య మంత్రి పుష్కర్ సింగ్ ధామి కి ఖానాపూర్ మండల ప్రజల తరపున స్వాగతం తెలియ జేస్తున్నామని తెలిపారు. ఎన్ని సర్వేలు చూసిన, ఈ సారి కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వం లో భారతీయ జనతా పార్టీ అధికారంలో కి రాబోతున్నదని తెలియజేస్తున్నాయని అన్నారు. ఎన్డిఏ కి రాబోయే 400 సీట్లలో మన మహాబాద్ పార్లమెంట్ సీటు కూడా ఉండాలని, మండల ప్రజలందరూ ఈ సారి కమలం పువ్వు గుర్తుకి ఓటు వేసి ప్రొఫెసర్ సీతారామ్ నాయక్ ని గెలిపించాలని కోరారు. ఈ నెల6 న జరిగే జన సభ కి మండలం నుంచి భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలనీ మండల ప్రజలను కోరారు.



## ప్రాచీన ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి

**కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతం**

**జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.**

**జయరాం రెడ్డి ప్రిన్సిపాల్ జూనియర్**

**సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు**

**ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు**

గణపురం మే 05 మేజర్ న్యూస్ సూర్య: ప్రాచీన ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు లు అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో వారు కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ పరిసరాలను శిల్ప సంపదను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన ఆలయాలు ఇప్పటికీ చెక్కుచెదర లేదని వందల ఏళ్ళు గడిచిన నేటికీ కళాఖండాలుగా మిగిలి పోయాయన్నారు. అద్భుత రాతి కట్టడాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అనంతరం అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. వారి వెంట గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి ఉన్నారు.





## తొర్రూర్ మండలంలోని గ్రామాలలో ఎమ్మెల్యే ప్రచారం



తొర్రూర్ మే 5 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మండలంలోని మాటేడు కిష్టాపురం కిష్ణాపురం తండ గ్రామాలలో ఊరూరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ను గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రచారం ప్రారంభించారు. ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కోలాటాలతో డప్పు సప్పులతో గ్రామస్తులు స్వాగతం పలుకుతున్నారు. గ్రామాలలో డాక్టర్ కడియం కావ్య గెలుపుకై పల్లెబాట పట్టి ఎన్నికల ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరుతూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో యశస్వి రెడ్డి మాట్లాడుతూ కావ్య కు అత్యధిక మెజారిటీ పాలకుర్తి మండలం నుండి అందించాలని ప్రతిపక్షాల మాటలు నమ్మకండి కేంద్రంలో ,రాహుల్ గాంధీ,ని ప్రధానిని చేయడమే మన ప్రధాన లక్ష్యం .కలిసికట్టుగా పని చేద్దాం. కావ్య అక్కని గెలిపిద్దాం. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో 40 ఏళ్ల వెనక్కి వెళ్ళింది. ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చింది .అందరం కలిసి అభివృద్ధి చేసుకుందాం. అని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు. సంతోష్ ,పార్టీ సీనియర్ నాయకులు వివిధ పార్టీ గ్రామ అధ్యక్షులు ముఖ్య నాయకులు అనుబంధ సంఘ నాయకులు మహిళా యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా**

## నిత్యావసర సరుకుల పంపిణీ

**మాజీ గ్రంథాలయ చైర్మన్ రమేష్ గౌడ్**



భూపాలపల్లి రూరల్ మే 05 మేజర్ న్యూస్ సూర్య: మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ భూపాలపల్లి అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట్ రమణ రెడ్డి ఎంతగానో శ్రమించారని అన్నారు. ఆయన జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చి పాస్టర్ కు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో మాజీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ఉన్నంత పదవులను పొంది ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని వారు దేవుని ప్రార్థించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ టౌన్ అధ్యక్షుడు బుర్ర రాజు గౌడ్, బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు దేవర ముత్తు, గమల్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బాటలో తనయుడు



మంగపేట, మే 5, సూర్య(మేజర్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అంటేనే ఐరెన్ లేడీగా బారత దేశమంతటా ఒక బ్రాండ్ సంపాదించుకుంది. కరోనా సమయంలో మైళ్ళ దూరం నడిచి అడవులు, గుట్టలు, లెక్క చేయకుండా ప్రజలకు సేవలు అందించి ప్రజలకు అండగా నిలిచింది. తల్లి బాటలోనే నేను అంటూ సీతక్క తనయుడు దనసరి సూర్య సైతం నిత్యం ప్రజలలో వుంటూ ప్రజా సేవకు అంకితం అవుతున్నారు. ఎవరికి ఆపద వచ్చిన నేను ఉన్నా అని భరోసా కల్పిస్తూ నిరుపేదలకు ఆర్థిక చేయుతనందిస్తూ అండగా నిలుస్తున్నారు. అనాది కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొంది యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రటరీగా మహబూబా బాద్ పార్లమెంట్ యూత్ ఇంచార్జ్ గా సూర్య పార్టీలో బాధ్యతలు చేపట్టారు. తన తల్లి మంత్రి అయినప్పటికీ కొంచెం కూడా గర్వం లేకుండా ఒక సాధారణ వ్యక్తిగా నిత్యం ప్రజలతో, ప్రజల మధ్య ఉంటూ, ప్రజలకు సేవలు అందిస్తున్నారు.

**ప్రజా సేవలో ముందున్న ''సూర్య''**

**-ఎవరికి ఆపద వచ్చిన అండగా ఉంటూ**

**-రాష్ట్ర వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు**

**-నిరుపేదలకు చేయుతగా నిలుస్తూ**

**-తల్లిక్కి దగ్గ తనయుడిగా గుర్తింపు**



**మానవత్వం చాటుకున్న సూర్య**

మండలంలోని మల్లూరు గ్రామంలో గల హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఓ వివాహ మహోత్సవానికి హాజరై తిరుగు ప్రయాణంలో వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనపై యాక్సిడెంట్ కాగా ఇది గమనించిన సూర్య హుటాహుటిన తన వాహనం లో ఎక్కించి మంగపేట లోని ప్రాథమిక హాస్పిటల్ లో అడ్మిట్ చేయడంతో పాటు మెరుగైన వైద్యం సేవలు అందించాలని వైద్యులు కోరి తన మానవత్వం చాటుకున్నారు.

**శుభకార్యాలలో సూర్య**

ఏ శుభకార్యం జరిగిన ఇంట్లో ఒక్కడిలా వెంటనే అక్కడికి చేరుకుని ఆ కార్యక్రమంలో పాల్గొంటారు. అంతేకాకుండా నిరుపేదలకు ఆర్థిక



ఇబ్బందులు తలెత్తిన చేయూత నందిస్తూ ముందుగా సాగుతున్నారు. ఎందరికి సహాయం అందించి నేను ఉన్న అని భరోసా కల్పిస్తున్నారు.

**ఆపదలో ఆపద్బాంధవుడిగా**

ఎక్కడ ఎవరికి ఆపద వచ్చిన వెంటనే స్పందించి ఆపద్బాంధవుడిగా అక్కడ ప్రత్యేక్షం అయ్యి అండగా నిలుస్తున్నారు. బాధలో ఉన్న వారికి నేను ఉన్నా అని భరోసా కలిస్తున్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూపార్టీ కార్యకర్తలను నిత్యం కంటికి రెప్పలా కాపాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యకర్తలే కంటికి రెప్పలా కాపాడుకుంటాం అన్న మాటలను సూర్య నిజం చేస్తున్నాడని ఆ పార్టీ వర్గాలే ఆనందంగా చెప్పుకొస్తున్నాయి.



## సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా కారల్ మారక్స్ జయంతి వేడుకలు



భూపాలపల్లి రూరల్ మే 05 మేజర్ న్యూస్ సూర్య: భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ భూపాలపల్లిలో ఆదివారం కారల్ మారక్స్ జయంతి వేడుకలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ పెట్టుబడిదారులనకి అత్యధిక లాభాలకు కారణమైన శ్రమికులచే ఉత్పత్తి చేయబడిన అదనపు విలువను ప్రథమంగా మార్క్స్ పేర్కొన్నాడని అన్నారు.సరుకులు ఉత్పత్తి ,చలామణి వినియోగం సందర్భంగా అదనపు విలువ ఏర్పడడం శ్రమ దోపిడీలను విశ్లేషించి నిరూపించిన ఏకైక వ్యక్తి మారక్స్ అని అన్నారు. మారక్స్ ఏంగెల్స్ వంటి వారి కృషితో 1864లో లండన్ నగరంలో అంతర్జాతీయ కార్మిక సంఘం ప్రథమ ఇంటర్నేషనల్ స్థాపించాడని అన్నారు. కష్టజీవుల దోపిడీని యజమానులు రాజ్యాంగ యంత్రం ఆస్తి ద్వారా కార్మిక వర్గాన్ని అనుచి వేస్తుందని పేర్కొంటూ కార్మిక వర్గం సమస్యల నుండి బయట పడాలంటే సంఘటితంగా పోరాటాలు చేశాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుదారి రమేష్ ,కడప శేఖర్ ,ఈ విజయలక్ష్మి ,మేకల మహేందర్, కొండపాక రజిని ,దుర్గం రోజా, ఉషారాణి ,బిక్షపతి, పెద్ద పోషాలు, రవి ,భరతక్క, వసంత్, ఎండి సుభాన్, ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

తొర్రూర్ మే 5 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9, 12, 14, 15, వార్డులలో ఇంటింటి కి కాంగ్రెస్ నాయకులు తిరుగుతూ మహిళలకు బొట్టు పెడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను గెలిపించాలని చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆదివారం తొర్రూరు మండలంలోని గ్రామాలకు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల. యశస్విని రెడ్డి ప్రచారానికి వెళ్తూ తొర్రూరు పట్టణ నాయకులకు తొర్రూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య కు ఓటు వేయాలని గడపగడప తిరుగుతూ ప్రతి ఓటర్ ను కలవాలని పట్టణ నాయకుల ను కొరినారు. ప్రచార కార్యక్రమం లో తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు .సోమా.రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి. రామచంద్రయ్య ,వైస్ చైర్మన్. జినుగు. సురేందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ చాపల. బాపు రెడ్డి, కౌన్సిలర్ లు భూసాని. రాము ,బిజ్జాల .మాధవి అనిల్ కుమార్ ,దొంగరి .రేవతి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అలువాల.. సోమయ్య, కుమార్, కల్లూరు. ప్రసాద్, ధారావత్ ,దేవేందర్ ,గణేష్, ప్రవీణ్, అనికర .రమేష్ ,రవి ,సోము, వెంకటాచారి ,భరత్, హరిప్రసాద్, రవి, రమేష్ ,పుట్ట.రాజు ,రాములమ్మ,, మహేశ్వరి ,అమల ,అనిత, రాణి, యశోద, జయమ్మ ,ఎల్లమ్మ,



వినోద,లు పాల్గొన్నారు.



## యాచకునికి ఆంజనేయ స్వామి భక్తుల సపర్యలు

కేసముద్రం, మే 5, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం రైల్వేస్టేషన్ ప్రాంతంలో సంచరిస్తున్న ఓ యాచకునికి ఆదివారం ఆంజనేయ స్వామి భక్తులు సపర్యలు చేశారు. మాసిపోయిన బట్టలు, గడ్డం, జుట్టు పెరిగి ఆ యాచకుడు అపరిశుభ్రంగా ఉండడంతో ఆంజనేయ స్వామి భక్తులు స్పందించారు. సమీపంలోని క్షౌరకుడిని పిలిపించి వెంట్రుకలు శుభ్రం చేయించి, కొత్త బట్టలు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అనే సూక్తిని అనుసరిస్తూ యాచకునికి సేవలందించి నట్లు తెలిపారు. ఆంజనేయ స్వామి ఈ సేవ చేసేందుకు తమకు అవకాశం కల్పించినట్లుగా భావిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదారులు ధరావత్ భీమానాయక్,పానుగంటి సుధాకర్, లాల్ సింగ్ నాయక్, ఇమ్మడి సంజీవ, శ్రీహర్ష, రణేష్ నాయక్, సంజయ్,సుధీష్ రెడ్డి పాల్గొన్నారు.

## గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్



కాటారం, మే 05, మేజర్ సూర్య న్యూస్ : పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్లమెంట్ ఎన్నికల మంథని నియోజక వర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం కాటారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎన్నికల ప్రచారంలో ప్రజలకు వివరించాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల్లో పక్కగా అమలు చేస్తుందని ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్, ఆడవారికి ఆర్టీసీలో ఫ్రీ, 10 లక్షల ఆరోగ్యశ్రీ తదితర పథకాలను ఇప్పటికే ప్రజలకు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అహర్షణలు కృషి చేస్తున్నారని అన్నారు . ఈ ప్రాంతంలో రాబోయే రోజుల్లో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని అన్నారు.యువకుడు విద్యావంతుడైన వంశీకృష్ణను ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గనికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమూనురి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రమేష్ రెడ్డి, ఓ బి సి మండల అధ్యక్షులు, కొట్టే ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, కడారి విక్రమ్ ,మంథని వైస్ ఎంపీపీ స్వరూప రెడ్డి, మాజీ సర్పంచులు సర్పంచ్ నవీన్ రావు, అంగజల అశోక్ కుమార్, దబ్బెట రాజేష్, , చీమల వెంకటస్వామి,, దోమల సమ్మయ్య, కోసరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్

# భారీ మెజార్టీతో గెలుస్తాండు

పెద్ద వంగర 05సూర్య మేజర్ న్యూస్: పెద్దవంగర మండల పరిధిలోని చిట్యాల చిన్న వంగర బొమ్మ కళ్ళు వడ్డెకొత్తపల్లి, పోచారం గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు మాజీ శాసనసభాపతి సిరికొండ మధుసూదనా చారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్ లాంటి అన్ని పథకాలు ఆగిపోయాయి, రైతుల ఆత్మహత్యలు పెరిగాయి కరెంట్ కష్టాలు మళ్ళీ వచ్చాయని అన్నారు. తెలంగాణ కోసం గొంతెత్తి తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే అని, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.



## పరకాల పట్టణానికి పూర్వ వైభవం తీసుక వస్తా

### పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ మెజార్టీ వచ్చేలా కృషి చేయాలి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, మే 05, మేజర్ న్యూస్: పరకాల పట్టణానికి పూర్వ వైభవం తీసుక వస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని రాజీపేట, సీతారాంపురం, మాదారం లోని పాత సిఎంఎస్ గోదాం, అంబేద్కర్ భవన్ తదితర ప్రాంతాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి ముఖ్య అతిధిగాహాజరైన్నారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజార్టి కంటే ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ మెజార్టి వచ్చేలా కృషి చేయాలన్నారు. పరకాల గడ్డపై నా మార్క్ చూపించాలనే తపనతో ఉన్నానన్నారు. కష్టపడ్డ కార్యకర్త లను కంటి రెప్పలా కాపాడుకుంటానని , కార్యకర్తలే నాకు ధైర్యం అని, మీరే నాకు బలం అని అన్నారు. కొత్త, పాత నాయకులని తేడా లేకుండా సమిష్టిగా కష్టపడి పని చేయాలన్నారు. అనంతరం దొమ్మాటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి లు మాట్లాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# బూటకపు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

## బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు పోరిక గోవింద నాయక్



మంగపేట, మే 5, సూర్య(మేజర్ న్యూస్):బూటకపు గ్యారంటీలతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చెందిన సీనియర్ నాయకులు, మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ అన్నారు. ఆదివారం మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సమావేశం నిర్వహించగా సమావేశానికి పోరిక గోవింద నాయక్ హాజరై మాట్లాడుతూ మోసపూరిత కాంగ్రెస్ పార్టీని రైతులు నమ్మొద్దని అన్నారు. రెండు లక్షల రుణమాఫి చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత మాట మారుస్తూ పబ్బం గడుపుతు రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ పాలనలో మండువేసవిలో చెరువులు మత్తడి పోశాయని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో చుక్కనీరు లేక వెలవెల బోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది వాన కాలంలో సాగు చేసిన వరి క్వింటాకు 500 ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక మాట మారుస్తున్నారని ఇది రైతులు గమనించాలని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉండేందుకు సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి పథకం తో లక్ష 116 రూపాయలు అందిస్తే. లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. ఓటు వేసే ముందు తెలంగాణ ప్రజల ఆలోచించాలని, మంగపేట గోదావరి కరకట్ట నిర్మాణం కోసం కవిత ముందుండి పర్మిషన్ తీసుకొచ్చారని ఈ విషయం ప్రజలు గమనించాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ఉపాధ్యక్షులు యడ్లపల్లి నరసింహారావు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ , జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందాం , పిఏసిఎస్ డైరెక్టర్ బాబురావు, నర్రా శ్రీధర్, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, పార్టీ నాయకులు, కర్రి శ్యాంబాబు, మాలికంట శంకర్, చిలకమర్రి రాజేందర్, కోరం సంతోష్, చిట్టిమల్ల సమ్మయ్య, యర్రంగాని మోహన్ రావు, కొమరం రాంమూర్తి, చల్లగురుగుల తిరుపతి, తోలెం నర్సింహారావు, గాదె శ్రీనివాస్ చారి, మంచాల నాగేందర్, వెంకట నారాయణ, చిన్నపెల్లి వెంకన్న, గౌస్, సుకుమార్, నిమ్మగడ్డ ప్రవీణ్, పూజారి శ్రీనివాస్, చిట్టిబాబు, కర్రీ శ్రీను, కోరం వెంకటేశ్వర్లు, నర్రా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





# మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలి

### టౌన్ అధ్యక్షులు గుగులోత్ నాయక్

కేసముద్రం, మే 5, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్ల మెంట్ బారాస ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ అన్నారు. ఆదివారం వీరు నాయక్ ఆధ్వర్యంలో బారాస శ్రేణులు కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో ఇంటింట విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్, మండల నాయకులు గుంజపొడుగు కొమ్మన్న, కేసముద్రం స్టేషన్ మాజీ ఉప సర్పంచులు మహమ్మద్ రఫీ, గుగులోత్ బద్రు నాయక్, నాయకులు చిట్యాల వీరన్న, మిట్ట గడుపుల మహేందర్, ఎండి గఫార్,లలిత, వంగాల అశోక్, జల్లంపల్లి సుధాకర్, జలంపల్లి శ్రీకాంత్,అనిల్ రాథోడ్, బానోత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



గణపురం మే 05 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బుద్ధారం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఆదివారం 2006, 27 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు చిన్న నాటి స్నేహితులు కలుసుకొని వారి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ కేరింతలు కొట్టారు అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో గురువులు. కిరణ్మయి. సురేష్. శ్రీధరబాబు. రమ్మనోహర్. కృష్ణమూర్తి.పూర్వ విద్యార్థులు.. విక్రమ్. అబిలాష్. రాజు. కబీర్. దేవేందర్. సురేష్. రాజేశ్వర్రావు. రాజేష్. స్వామి. రాజు. అస్లాం. అనూష. వసంత. ఉమా. స్పందన. భవాని. సరిత. రజని. కోమల. కవిత. నాగరాణి. రమ్యవేణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలి

పర్వతగిరి (మే 5 )సూర్య న్యూస్: మతాల మధ్య విద్వేషాలు పెంచి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్న బీజేపీ పార్టీ ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మట్టికరిపించి ప్రజాస్వామ్య పాలన అందించే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కోరారు మండలంలోని 33గ్రామ పంచాయతీ లలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం మండలంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం చేశారు..ఈ సందర్భంగా,ఆయా గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను, గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ఐదు న్యాయాలను ప్రజలకు వివరించి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు,ఈ కార్యక్రమములో ఆయా గ్రామాల అధ్యక్షులు గొడుగు రమేష్, ముదురుకోలా రమేష్,రాంచంద్రు, బావుసింగ్,స్కైలాబ్, పాషా, పార్టీ కార్యకర్తలు,రాజబాబు, అఖిల్, నజీర్, గొల్లపెల్లి కుమార్, రమేష్,యాకయ్య, దర్గయ్య, వినయ్,శ్రీనివాస్, ఎల్లగౌడ్ మామిండ్లపెల్లి రాజు, బొట్ల వెంకన్న,యస్ శ్రీను, సుధాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారీ మెజార్టీతో బలరాం నాయకులు గెలిపించండి

ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చిన విశ్వనాథ ప్రసాద్ బాబు

వాజేడు మే 5 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని కొంగాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయకులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ బాబు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అదేవిధంగా దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ ఎంపీ సీట్లు గెలుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందులో భాగంగానే మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించుకోవాల్సిన అవసరం మనపై ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి చేతి గుర్తుపై అత్యధిక మెజార్టీ ఓట్లు ఏపించి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కొంగాల గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి పాయబాట్ల జగన్నాధపురం గ్రామాల నుండి అత్యధికంగా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు సుమారు 100 మందితో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి కొంగాల గ్రామపంచాయతీలో అత్యధిక మెజార్టీ తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వాజేడు నాగారం సర్పంచ్ తలడి ఆదినారాయణ ఎస్టీ సెల్ నాయకులు రామ్మూర్తి మైనార్టీ సెల్ నాయకులు ఎస్.కె షబ్బీర్ పాషా సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి



జగన్నాథరాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాట్ల సీతారామరాజు కాంగ్రెస్ నాయకులు మోడెం సురేష్ దుర్గారావు ఎస్ కే ఖాజావలి రాణి మేకల రాంబాబు చెన్నం శ్రీనివాస్ చెన్నం రామ్మూర్తి చిచ్చడి వెంకటేశ్వర్లు వత్సవాయి రమేష్ దాట్ల కిషోర్ అనుముల సంజీవరావుతదితరులు పాల్గొన్నారు.



# మతతత్వం బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడండి

## ఏకపక్షంగా గడ్డం వంశీ కృష్ణకి ఓటు వేసి గెలిపించండి

## కాంగ్రెస్ 5 గ్యారెంటీలను పక్క అమలు చేస్తుంది

## మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అమీర్

భూపాలపల్లి రూరల్ మే 05 మేజర్ న్యూస్ సూర్య: మతతత్వం బిజెపి పార్టీని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడాలని ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఓటు వేసి గెలిపించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ,మస్జిద్ ప్రెసిడెంట్ షేక్ అమీర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ అమీర్ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో 52 ఏళ్ల జాతీయ జెండాని ఎగరవేయని ఆర్ఎస్ఎస్ బిజెపి పార్టీ ఈరోజు దేశభక్తి గురించి మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందని అన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీని ఆదరించిన ప్రజానీకానికి వారు చేసింది ఏమీ లేదని ,బిఆర్ఎస్ పార్టీ పై ప్రజలకి నమ్మకము పోయిందని ఎట్టి పరిస్థితుల్లోనూ బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలో హిందూ ,ముస్లిం, క్రిస్టియన్స్ అనే తేడా లేకుండా కలిసిమెలిసి ఉంటున్నారని ,బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మతపరమైన విద్వేషాలు సృష్టిస్తూ అన్నతమ్ములముగా కలిసి ఉన్న హిందూ ముస్లింలను విడదీసి పాలించే ప్రయత్నం బిజెపి పార్టీ చేస్తుందని అన్నారు. పాలు నీళ్లు గా కలిసిమెలిసి ఉన్న హిందూ ముస్లిం క్రిస్టియన్ల మధ్యలో తులసి వనంలో గంజాయి మొక్కల బిజెపి పార్టీ వచ్చి వారిని విడదీసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. గంగా జమున తహజీబ్ లాంటి మన దేశాన్ని మోడీ ప్రభుత్వం ముక్కలు చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం దమ్ముంటే దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడగడం కాదు విద్య వైద్యం ఉద్యోగ నియామకాల్లో ఇంతవరకు ఏమేం చేశారో చెప్పాలని అన్నారు. విద్య వైద్యం ఉద్యోగాలు నియామకాలు వీటి ఏవీటిలోనూ సామాన్య ప్రజలకు బిజెపి ప్రభుత్వం చేసింది ఏమి లేదని



ఓటమి భయంతో దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ప్రభుత్వం ఇంతవరకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ ఓడిపోతుంది అనే భయంతో ఫేక్ వీడియోలు సృష్టించి వాటిని బిజెపి ఐటి సెల్ ద్వారా సోషల్ మీడియాలో ప్రచురిస్తున్నారని అన్నారు . ఫేస్బుక్, వాట్సప్ ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఫేక్ వీడియోలు సృష్టించి ప్రజలు నమ్మే విధముగా ఫార్వర్డ్ చేస్తున్నారని అన్నారు. ఇది తెలియని కొందరు వాట్సాప్ యూనివర్సిటీలో పట్టభద్రులైన వారు వాటిని నమ్మి పదేపదే ఫార్వర్డ్ చేస్తూ అబద్ధాన్ని నిజముగా నమ్మే విధముగా చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ఫేక్ వీడియోలను ప్రజలు నమ్మొద్దని ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారని కచ్చితంగా ఈసారి బిజెపి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 5 గ్యారెంటీ లతో ప్రజలకు భరోసా కల్పిస్తూ ప్రజల్లోకి 5 గ్యారెంటీల అమలుపై ప్రజానీకానికి తెలుపుతూ ముందుకు సాగుతుందని అన్నారు . తాతకు మించిన మనవడిలా, నాన్నకు తగినట్లు తనయుడిలా గడ్డం వంశీకృష్ణ తన పనితనాన్ని తన భరోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ బాబు అండదండలతో రానున్న ఎంపీ ఎలక్షన్లో గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆశ భావం వ్యక్తం చేశారు.

### ఆరు గ్యారెంటీలు అమలు చెయ్యిమంటే...

# ముక్కోటి దేవుళ్లపై ఒట్లు వేస్తున్న సీఎం



**ఎన్నికల హామీలో కాంగ్రెస్ ఇచ్చిన బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయి**


**కాంగ్రెస్ వచ్చాక అన్నీ పథకాలు...గోవిందా**

**ప్రజలు సద్దితిన్న రేవు తలవాలి**

**మాజీ మంత్రి హరీష్ రావు**

భీమదేవరపల్లి, మే 5 (సూర్య మేజర్ న్యూస్): ఆరు గ్యారెంటీలు అమలు చెయ్యిమంటే...ముక్కోటి దేవుళ్లపై ఒట్లు వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం హుస్నాబాద్ నియోజకవర్గములోని భీమదేవరపల్లి మండలంలోని ములుకనూర్ గ్రామంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ అధ్యక్షతన కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి రోడ్ షో నిర్వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ,ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవిందర్ రావు లు పాల్గొని వినోద్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణ ప్రజల తలరాతలు మార్చే ఎన్నికలు, కాంగ్రెస్, బీజేపీ లకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం...రాష్ట్ర ప్రజలను పట్టించుకోరు.వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు అన్నారు . నూటయాబై రోజులైన కాంగ్రెస్ హామీ ఏమైంది అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జూటా మాటలు చెప్పింది. 6 గ్యారంటీలు అమలు ఇచ్చి న మహిళలకు 2500లు ఎక్కడ పాయే, మహాలక్ష్మి గ్యారెంటీ మహా మోసం,రైతులకు 500 భోనస్ ఏమైంది,4000ల పెన్షన్ హామీ ఎక్కడ పాయే...జనవరి నెలలో పెన్షన్ ఎగ్గొట్టాడు.విద్యార్థులకు 5లక్షల భోరోసా కార్డు..నిరుద్యోగులకు భృతి...పేదలకు ఇళ్ళు ఇవ్వలేదు. కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన బాండ్ పేపర్ల సంగతి ఏమైంది బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయి అన్నారు. దేవుళ్ళ మీద ఒట్లు వేసి ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ సందర్భంగా కొత్తకొండ వీరభద్రుడు కాంగ్రెస్ మాయలో పడక. బతికిపోయాడన్నారు.అబద్దాలు చెప్పి ఆగం చేశారు.కళ్యాణలక్ష్మి తులం బంగారం ఎక్కడ పాయే, బంగారంకాంగ్రెస్ వచ్చాక ధరలు పెరిగాయి. కేసీఆర్ ఇచ్చిన పథకాలకు ఎగనామం పెడుతున్నారు.కేసీఆర్ కిట్ బంద్, మంచినీళ్లు వస్తాలేవు.కేసీఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు 11 సార్లు రైతులకు 72000ల కోట్లు రైతుబంధు ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇంతవరకు 15000 ఇస్తానని ఇవ్వలేదన్నారు.ప్రజలు మార్పు కోరుకున్నది ఇందుకేనాకాంగ్రెస్ వచ్చాక అన్నీ పథకాలు...గోవిందా అయ్యాయిరాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కూడా గోవిందా అవుతుంది అని జోష్యం చెప్పారు.ప్రజలంతా ఓట్లు వేసి ఎంపీగా వినోదన్ననే గెలిపించాలనీ అన్నారు.కాంగ్రెస్ రైతు రుణమాఫీ చెయ్యలేదు,వినోదన్న అభివృద్ధి సాధకుడు, అభివృద్ధి చెందాలంటే వినోదన్న గెలవాలి.ఐదేళ్లలో బండి సంజయ్ ఏం చెశాడుబీజేపీ పదేళ్ళలో పెట్రోల్, డీజిల్ దరలు పెంచి ప్రజలపై భారం మోపింది.జీఎస్టీ ద్వారా ప్రజల నడ్డి విరుస్తున్నారు.కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే...తెలంగాణ కు కేసీఆర్ సారే శ్రీరామరక్ష. కేసీఆర్ సీఎం గా ఉన్నన్ని రోజులు ప్రజలు సంతోషంగా ఉన్నారు.కాంగ్రెస్ వచ్చాక కష్టాలు మొదలయ్యాయి.కాంగ్రెస్ పాలనలో కరెంటు, సాగునీళ్లు బంద్ అయ్యాయి.బీజేపీ ఒక్క మెడికల్ కాలేజీ అయిన ఇచ్చిందా,ప్రజలు సద్దితిన్న రేవు తలవాలి....కరీంనగర్ ఎంపీగా వినోదన్నను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగాబోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజలను గారడీ చేసి అధికారంలోకి వచ్చింది.ఇచ్చిన హామీలు అమలు చేయమంటే సీఎం రేవంత్ దేవుళ్ళ పై ఒట్లు వేస్తున్నారు.కాంగ్రెస్ జూటా మాటలు నమ్మి ప్రజలు మళ్లీ పోవడానికి సిద్ధంగా లేరు.బండి సంజయ్ చేసింది చెప్పలేక దేవుళ్ళ పేరుతో రాజకీయాలు చేస్తున్నారు.కాంగ్రెస్ పాలనలో పొలాలు ఎండిపోయాయి...కరెంటు బంద్ అయింది. కాంగ్రెస్ కు ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెట్టడతారు.బీజేపీ మతరాజకీయాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ జెడ్పిటిసి వంగ రవీందర్, కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, మాజీ ఎంపీపీ సంఘసంపత్ యాదవ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, గుంటి ఓదెలు ,ఎంపీటీసీలు యాటపోలు రాజమణి శ్రీనివాస్, బొల్లంపల్లి రమేష్, అప్పని పద్మ, బిఆర్ఎస్ నాయకులు ఏనుగు సత్యవతి సురేందర్ రెడ్డి కోక్కర కొండ రాజు , ఎర్రోజు వినయ్ ,బుర్ర రాజు,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు హాజరైనారు.

# పొరపాట్లకు తావులేకుండా ఈవిఎంల కమిషనింగ్ పూర్తి చేయండి



**జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ తో కలసి ఈవీఎం లను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య**

వరంగల్ ప్రతినిధి మేజర్ న్యూస్ సూర్య మే (5 ) ఉమ్మడి వరంగల్ జిల్లా లోని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటిపొరపాట్లకు తావులేకుండా ఈ వి ఎం ల కమిషనింగ్ పూర్తి చేయాలి వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. మే 13వ తేదీన లోకసభ ఎన్నికల పోలింగ్ జరగనున్న దృష్ట్యా ఆదివారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ లోని ఈవియం గోదాం లో నిర్వహిస్తున్న వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, అసంబ్లీ సెగ్మెంట్ల ఈవియం, వివిపాట్, సియు ల కమీషనింగ్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ తో కలసి జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజక వర్గానికి చెందిన 279పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (20 శాతం రిజర్వుతో కలుపుకొని ) 1046 బ్యాలెట్ యూనిట్ లు, 348 కంట్రోల్ యూనిట్ లు, 390 వివిపాట్ లను 32 టెబుల్స్ ద్వారా కమీషనింగ్, అదేవిధంగా వరంగల్ తూర్పు నియోజక వర్గానికి చెందిన 230 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (20 శాతం రిజర్వుతో



కలుపుకొని ) 862 బ్యాలెట్ యూనిట్ లు, 287 కంట్రోల్ యూనిట్ లు, 322 వివిపాట్ లను 21 టెబుల్స్ ద్వారా కమీషనింగ్ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ నియోజక తూర్పు, వర్ధన్నపేట, వర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు అశ్వినీ తానాజీ వఖేడే, సిదం దత్తు, తహసీల్దార్ లు మహ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్ రావు, విజయ్ ఎన్నికల అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిరంగి యాదలక్ష్మికి ఘన నివాళులు

**డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్‌ను పరామర్శించిన మాజీ కేంద్ర సహాయ మంత్రి పోన్ రాధా కృష్ణ, బిజేపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్**

పరకాల, మే 05, మేజర్ న్యూస్: బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ తల్లి సిరంగి యాదలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మాజీ కేంద్ర సహాయ మంత్రి పోన్ రాధాకృష్ణ, వరంగల్ పార్లమెంట్ బిజేపి అభ్యర్థి ఆరూరి రమేష్ లు సిరంగి యాదలక్ష్మి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ను పరామర్శిం చారు. వీరి వెంట పరకాల బిజేపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేకల రాజవీరు, కౌన్సలర్ కొలనుపాక భద్రయ్య, బాసాని సోమరాజు, దగ్గు విజేందర్ రావు, పోట్లపెల్లి సుధాకర్ రావు, మారేడుకొండ భాస్కరాచారి, ముత్యాల దేవేందర్, దామ సతీష్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ పకడ్బందీగా ఏర్పాటు చేయాలి



### అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనిపించేలా బ్యాలెట్ పేపర్ అమర్చాలి

### జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

భూపాలపల్లి రూరల్ 05 మేజర్ న్యూస్ సూర్య: ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ స్టేడియంలోని సింగరేణి మినీ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న ఈవిఎమ్ కమిషనింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ బియూ లలో అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనిపించేలా బ్యాలెట్ పేపర్ సక్రమంగా అమర్చాలని అన్నారు. బ్యాలెట్ పత్రాల కూర్పు సక్రమంగా చేపట్టి, బ్యాలెట్ స్క్రీన్ ని అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గానికి 42



మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున మూడు ఈవిఎం లలో పోస్టల్ బ్యాలెట్లు అప్ లోడ్ చేస్తున్నట్లు తెలిపారు వివిప్యాట్ లో సీరియల్ నెంబర్, అభ్యర్థి పేరు, సింబల్ లోడింగ్ యూనిట్ తో లోడ్ చేయాలన్నారు. ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి కమిషనింగ్ హాల్ వరకు సిసి కెమెరాల పర్యవేక్షణలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేశామని, గుర్తింపు కార్డులు లేకపోతే కమిషనింగ్ కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించొద్దని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో కమిషనింగ్ ప్రక్రియ ఎంతో ముఖ్యమైన గట్టమని అన్నారు. అనంతరం భూపాలపల్లిలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. జిల్లాల వారీగా పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అర్జీ పెట్టుకున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. పోస్టల్ బాలేట్ కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రతి ఉద్యోగి ఐడి కార్డ్, ఓటర్ ఐడి, జిల్లా పేరు, పోలింగ్ స్టేషన్ నంబర్లను నిశితంగా పరిశీలించి ఏ చిన్న పొరపాటుకు తావు లేకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు పోస్టల్ బాలెట్ వినియోగానికి అవకాశం ఉందని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ పార్టీకి భారీ షాక్... పార్టీకి రాజీనామా చేసిన మంథని నియోజకవర్గ ఇంచార్జ్ అట్టెం రమేష్ ముదిరాజ్

### త్వరలో భవిష్యత్ కార్యాచరణ : అట్టెం రమేష్ ముదిరాజ్

కాటారం, మే 05, మేజర్ సూర్య న్యూస్: 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన బీఎస్పీ పార్టీకి రోజురోజుకు బలం తగ్గుతుంది. ఆర్ఎస్ ప్రవీణ్ రాజీనామాతో కీలక నేతలు పార్టీ మారుతున్నారు. ఆ పార్టీకి చెందిన మంథని నియోజకవర్గ ఇంచార్జ్ అట్టెం రమేష్, నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్, జిల్లా కోశాధికారి రాజన్న , రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అట్టెం రమేష్ మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ మహనీయుల భావజాలంతో ఏర్పాటు అయిన గొప్ప పార్టీ అని కొనియాడారు. మాకు మంచి గుర్తింపు ఇచ్చి నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతను ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇన్ని రోజులు సహకరించిన బీఎస్పీ కుటుంబానికి జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. మంథని నియోజకవర్గం అధ్యక్షులు రామిల్ల రాకేష్ మాట్లాడుతూ పార్టీకి రాజీనామా చేయడం బాధాకర విషయం అని తెలిపారు. జిల్లా కోశాధికారి కందుగుల రాజన్న మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ చాలా గొప్ప పార్టీ అయినప్పటికీ రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు.రాజీనామా చేసిన వారిలో కాటారం మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మౌలానా, కాటారం సెక్టర్ అధ్యక్షులు బీరెల్లి మహేష్, మలహరి మండల అధ్యక్షులు గుగ్గిల రాజకుమార్, మహదాపూర్ మండలం నాయకులు మంచినీళ్ల శ్రీకాంత్, మహేష్, అఖిల్, తదితరులు ఉన్నారు..

# దేశాన్ని విచ్చిన్నం చేయాలని బిజెపి చూస్తుంది



### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

మహబూబాబాద్, టౌన్, మే 05, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని బాలాజీ గార్డన్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోరుతూ ఆదివారం నాడు జరిగిన సీపీఎం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశాన్ని విచ్చిన్నం చేయాలని, ముక్కలు చేయాలని బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ లు చూస్తున్నాయని అన్నారు కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హిందు మహిళల పుస్తెలు గుంజుకుని ముస్లింలకు ఇస్తారని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు సిగ్గు చేటని ,ఇది సాధ్యమా అని ప్రశ్నించారు. రైతు బంధు నాలుగైదు రోజులలో అందరికీ వస్తుందని, ఇటీవల కురుసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించేందుకు ఈసీ నిన్న క్లియరెన్స్ ఇచ్చిందని, త్వరలో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయల పంట నష్ట పరిహారం అందిస్తామన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 నాటికి రెండు లక్షల రుణమాఫీ పథకం అమలు చేస్తామన్నారు. దేశ సార్వభౌమాధికారం , సమగ్రత ను కాపాడడానికి



మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డా 'మురళీ నాయక్, డోర్నకల్ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వీరయ్య,రాష్ట్ర నేతలు నాగయ్య, సూర్ణపు సోమయ్య, సాదుల శ్రీనివాస్, కాంగ్రెస్, సీపీఎం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆశ చూపి

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది



### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు మే 05, (సూర్య న్యూస్): కాంగ్రెస్ పార్టీ లేనిపోని హామీలతో ప్రజలకు అత్యాశ చూపెట్టి గెలిచిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు.వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం ఆత్మకూర్ మండలంలోని ఆగ్రంపాడ్ ,నాగయ్యపల్లి, అక్కంపేట ,లింగమడుగుపల్లి ,పెద్దాపూర్, కామారం గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ..కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపడం వల్లే ప్రజలు మోసపోయారని, బిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోయిందని,దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ రూపంలో ప్రజలకు దరిద్రం వచ్చిందని అన్నారు.ఆరు గ్యారంటీలలో ఒక్కటి కూడా అమలు కాలేదని, 4000 పెన్షన్ రాలేదని, మహిళల వివాహాలకు తులం బంగారం ఇస్తామని ఇవ్వలేదని,కరెంటు కోతలు పెరిగాయని అన్నారు.కేసిఆర్ ఉన్నప్పుడు ఈ బాధలు లేవని తెలిపారు. మోసపోతే గోసపడతామని కేసిఆర్ ముందే హెచ్చరించారని, అయినా ప్రజలు వినకుండా మోస పోయారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గాలి మాటలు చెప్పి మోసగించే వారి మాటలు మరోసారి నమ్మవద్దన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా,తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో బతికేలా చేసిన బిఆర్ఎస్ కే మద్దతు తెలుపాలని



ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు లేతాకుల సంజీవ రెడ్డి,నాయకులు బొల్లోజు కుమారస్వామి,బొల్లెబోయిన రవియాదవ్,కాంతాల కేశవరెడ్డి,సావురే రాజేశ్వర్ రావు,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా

# ప్రతి కార్యకర్త పనిచేయాలి

### పాలకుర్తి నియోజకవర్గం

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

రాయపర్తి ఏప్రిల్ 5 (మేజర్ న్యూస్ సూర్య): వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి కోరారు పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఆదివారం మండలంలోని మురిపిరాల పోతిరెడ్డిపల్లి ఊకల్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ ప్రచార కార్యక్రమానికి పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ ఝాన్సీ రెడ్డి హాజరై ఇంటింటికి ఆడపడుచులకు బొట్టు పెట్టి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఝాన్సీ రెడ్డికి ఆడపడుచులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలనలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా రంజక పాలన నడుస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అమలుపరిచి చూపిస్తుందని తెలిపారు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించి ఓటు అడగాలని కార్యకర్తలను కోరారు గత పది సంవత్సరాలలో బిజెపి బి ఆర్ ఎస్ పాలనలో కేంద్రంలో రాష్ట్రంలో ప్రజలు విసుకు చెందారన్నారు అందుకోసమే రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీని ప్రజలు పక్కకు పెట్టి కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు అలాగే



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బిజెపి పార్టీని చిత్తుగా ఓడించి రాహుల్ గాంధీనీ ప్రధానమంత్రి చేయాలన్నారు అందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుని వలె కృషిచేసి పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు కార్యకర్తల కుటుంబాలకు తాను ఎప్పుడు అండగా ఉంటానన్నారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అండదండలతో రాయపర్తి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానన్నారు ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జామ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి నాయకులు గోపాల్ రెడ్డి మాచర్ల ప్రభాకర్ పెండ్లి మహేందర్ రెడ్డి సంధి కృష్ణారెడ్డి అశోక్ వనజారాణి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



### చామల గెలుపు కోసం కొమ్మూరి తనయుడు

### ప్రశాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం

బచ్చన్నపేట మే-5 (మేజర్ న్యూస్ సూర్య) మండలంలోని పోచన్నపేట గ్రామంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి తనయుడు కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజల కోసం పరితపించే చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటి తో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆకిరెడ్డి రెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సీనియర్ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు మరియు మండల నాయకులు పాల్గొన్నారు

### బిఆర్ఎస్ ఆత్మీయ

### సమ్మేళనంను జయప్రదం చేయండి

బచ్చన్నపేట మే-5 (మేజర్ న్యూస్ సూర్య) మండల కేంద్రములోని శ్రీనిధి గార్డెన్ లో నేడు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం ఏర్పాటు చేసే ఆత్మీయ సమావేశం జయప్రదం చేయాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బోడిగం చంద్ర రెడ్డి విజ్ఞప్తి చేసారు.ఈ సమావేశానికి ఎం ఎల్ ఎ పల్ల రాజేశ్వర్ రెడ్డి హాజరు అవుతున్నట్లు వారు వెల్లడించారు.దీనిని దృష్టిలో ఉంచుకొని మండలములోని వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ కార్యకర్తలు, గ్రామ అద్యక్షులు వారి అనుబంధ కమిటీల సభ్యులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, రైతు కో ఆర్డినటర్లు, ముఖ్య నాయకులు, మండల నాయకులు, మాజీ సర్పంచ్ ఫోరం అద్యక్షులు, ఖ్ఖీఇ ఫోరం అద్యక్షులు బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయలని వారు కోరారు.

### ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మకూరు మే 05,(సూర్య న్యూస్); ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1998-99 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు కుమారస్వామి,అయిలయ్య, మాధూరిదేవి, మనోహర్, శ్రీనివాసాచారి,సాంబమూర్తి, మాట్లాడుఊ 25 వసంతాల వేడుక తరువాత తమను పిలించి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందనారు.వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో పేద విద్యార్థులకు విద్యాబోధన అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్జులందరికీ తమవంతుగా గురువులను గౌరవించి కృతాజ్ఞాభివందనములు తెలియజేసే బాధ్యత ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు గురువులను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు

భూపాలపల్లి రూరల్ 05 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 10వ తరగతి ,ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ, ప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షలు 2024 ఆదివారం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసాయని విద్యాశాఖ అధికారి ఎన్.రాంకుమార్ ,ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు రాంకుమార్ ,రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భూపాలపల్లి లో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను 25 మంది దరఖాస్తు చేసుకోగా 21 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. 3 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు సజావుగా నిర్వహించే విధముగా అన్ని రకాల మాలిక సదుపాయాలు అందిస్తూ, విద్యా శాఖకు సలహాలు, సూచనలు అందించిన జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రాకు, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కె .వెంకటేశ్వర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు పరీక్షలను ప్రశాంత వాతావరణంలో రాసే విధముగా ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ,వైద్యశాఖ, మున్సిపల్ శాఖ, పోస్టల్ శాఖ, రోడ్డు రవాణా శాఖ, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, జిల్లా పౌర సంబంధాల శాఖ, ఖజానా శాఖఅధికారులకు చీఫ్ సూపరింటెంట్ లకు డిపార్ట్మెంటల్ అధికారులకు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు ,ఇన్విజిలేటర్స్ కు విద్యాశాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



### ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు

### ఉపాధ్యాయులకు ఘన సన్మానం

భూపాలపల్లి రూరల్ మే 05 మేజర్ న్యూస్ సూర్య:శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల జంగేడు 1998- 99 పూర్వ విద్యార్థుల సమ్మేళనం సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శ్రీ వివేకానంద లో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలిశారు. సందర్భంగా 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులంతా వివిధ రంగాలలో స్థిరపడి చిన్ననాటి మిత్రులను కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎవరు ఏ రంగాలలో స్థిరపడ్డారు వారి యోగ క్షేమాలను మంచి చెడులను ఒకరికొకరు పంచుకున్నారు. చిన్ననాటి చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. మన జీవితంలో ఎన్నో ఉన్నతమైన స్థాయిలో స్థిరపడ్డ చిన్ననాటి మిత్రుని స్నేహం ఎప్పటికీ మరువలేనిధని అన్నారు.ఏ రంగంలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ చిన్ననాటి స్నేహితుల అంతా కలిసి ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరూ ఒక తాటిపై ఉండి ఒకరికొకరు సహకరించుకోని స్నేహ విలువను నిరూపించాలని అన్నారు. అనంతరం వారికి విద్య బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు మరియు వారి ఆశీర్వాదాలు తీసుకున్నార్చు



## పాలకుర్తి నియోజకవర్గం బూత్ కన్వీనర్లతో సమావేశమైన ఎమ్మెల్యే



తొర్రూర్ మే 5 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్లతో ఎమ్మెల్యే మామిడాల శశిని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమావేశమైనవారు. సమావేశంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా అయితే కలిసికట్టుగా ఉండి ఎలాగైతే గెలిపించారో వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో కడియం కావ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించి వరంగల్ పార్లమెంట్ పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడదామని అన్నారు. ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కష్టనష్టాలు బూత్ కన్వీనర్లు బూత్ ఏజెంట్లు వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో పాలకుర్తి అసెంబ్లీ నుంచి అన్ని నియోజకవర్గాల కంటే ఎక్కువ మెజారిటీ తీసుకొచ్చి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇద్దామని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి ని చేయడానికి డాక్టర్ కడియం కావ్య ను గెలిపించాలని బూత్ కన్వీనర్లు బూత్ ఏజెంట్లకు దిశా నిర్దేశం చేసినారు. డాక్టర్ కడియం కావ్య గెలుపు వరంగల్ పార్లమెంట్ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.

## ఎమ్మెల్యే కోరంను పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం, మే 5 ,మేజర్ న్యూస్ (సూర్య): ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి ఇటీవల మృతి చెందగా ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మృతుని పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని కోరారు. ఎమ్మెల్యే కోరం ను పరామర్శించిన వారిలో తుమ్మల వెంట ఖమ్మం జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి,కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ,సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్ తదితరులు ఉన్నారు.